ప్రజల మాట ప్రగతి బాట

నాగార్జున సాగర్ నియోజకవర్గం



కంపసాగర్‌లో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే భగత్‌కుమార్ సతీమణి నోముల భవాని

## మన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం

- ఎమ్మెల్యే భగత్‌కుమార్ సతీమణి నోముల భవాని

త్రిపురారం, నవంబర్ 22: తెలంగాణ సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమని ఎమ్మెల్యే భగత్‌కుమార్ సతీమణి నోముల భవాని అన్నారు. బుధవారం త్రిపురారం మం డలంలోని కంపసాగర్, కోమటిగూడెం గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆమెకు మహిళలు కోలాటలు, నృత్యాలతో, మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా భవాని మాట్లాడుతూ రైతుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని అన్నారు. నిరంతరం ప్రజల సంక్షేమం కోసం, రాష్ట్ర అభివృద్ధికి పాటుపడే నాయకుడు సీఎం కేసీఆర్ అని కొనియాడారు. నియోజకవర్గ అభివృద్ధి పాటుపడే భగత్‌ను గెలిపించి మరింత అభివృద్ధికి సహకరించాలని సూచించారు. కారు గుర్తుకు ఓటేసి భగత్‌కుమార్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్, వితంతువు, ఒంటరి మహిళలకు పింఛన్లు అందిస్తూనే మహిళల రక్షణ కోసమే షీటీంలను ఏర్పాటుచేసిన ఘనత బీఆర్‌ఎస్ ప్రభుత్వానిదేనని అన్నారు. సర్పంచ్ అడివయ్య, మాజీ ఎంపీపీ ధూళిపాల రామచంద్రయ్య, కొండలు, బొల్లం సైదులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ మళ్లీ సీఎం కావాలి

- ఎమ్మెల్యే భగత్‌కుమార్ తల్లి నోముల లక్ష్మి

త్రిపురారం, నవంబర్ 22: రాష్ట్రంలో అభివృద్ధి కొనసాగాలంటే సీఎం కేసీఆర్ మళ్లీ సీఎం కావాలని ఎమ్మెల్యే భగత్‌కుమార్ తల్లి నోముల లక్ష్మి అన్నారు. బుధవారం మండలంలోని కంపాలపల్లి, కొణతాలపల్లి, మునగాబావి గూడెం గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మహిళలకు సంక్షేమ పథకాలు అందిస్తుంది బీఆర్‌ఎస్ ప్రభుత్వమేనన్నారు. నియోజకవర్గంలో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్న నాయకుడు నోముల భగత్ అని అన్నారు. గత పాలకులు కొణతాలపల్లిలో వరద కాల్వ పోతున్నా పట్టించుకోలేదని ఎద్దేవా చేశారు. 2020లో దివంగత ఎమ్మెల్యే నోముల నర్సింహయ్య ప్రత్యేకంగా వరద కాల్వను ఏర్పా టు చేసి రైతులకు అందుబాటులోకి నీరు తెచ్చి కొణతాలపల్లి గ్రామాన్ని సస్యశ్యామలం చేశారని తెలిపారు. విషయాన్ని గ్రామస్థులు మరిచిపోలేదన్నారు. సర్పంచ్‌లు జొన్నలగడ్డ వెంకట్‌రెడ్డి, చిమట మట్టయ్య, బొబ్బిడి అనంతరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మహిళ అధ్యక్ష, కార్యదర్శులు మాద ధనలక్ష్మి, గగ్గనపల్లి వనజ, పనస మంజుల, బొడ్డు కలమ్మ, మాదవమ్మ, కనకమ్మ, చిమట మట్టమ్మ, అంజమ్మ, లక్ష్మమ్మ, కాశయ్య, నిరంజన్‌రెడ్డి పాల్గొన్నారు.



కంపాలపల్లిలో బీఆర్‌ఎస్‌కు ఓటేయాలని అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే భగత్‌కుమార్ తల్లి నోముల లక్ష్మి

## ఎమ్మెల్యే భగత్‌ను గెలిపిస్తేనే మరింత అభివృద్ధి

- బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు పాశం గోపాల్‌రెడ్డి

గుర్రంపోడ్, నవంబర్ 22: బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే భగత్‌కుమార్‌ను గెలిపిస్తేనే నియోజకవర్గం మరింత అభివృద్ధి జరుగుతుందని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు పాశం గోపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని వట్టికోడ్, కొప్పోలు, ఉట్లపల్లి నుంచి 56కుటుంబాలు, వెల్దండ సుధాకర్‌రెడ్డి, నర్సిరెడ్డి, వెంకట్‌రెడ్డిలు బీఆర్‌ఎస్‌లోకి చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆ హ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్‌తోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో ఎనలేని ప్రగతి సాధించినట్లు పేర్కొన్నారు. కారు గుర్తుకు ఓటేసి భగత్‌ను అధిక భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. నాయకులు బైరు బలరాములు, మల్లోజు నాగార్జునాచారి, తిరందాస్ అంజయ్య, షేక్ అమీర్, పాల్వాయి సైదు లు, బొడ సురేష్, అందుగుల రవి, అందుగుల సైదులు, పోలగోని భిక్షమయ్య ఉన్నారు.



గులాబీ కండువా కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు గోపాల్‌రెడ్డి

# ఎన్ని కుట్రలు చేసినా గెలిచేది బీఆర్‌ఎస్సే

- బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్
- జానారెడ్డి సొంతూరులో ప్రచారానికి భారీగా తరలివచ్చిన జనం



హాలియాలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్, పక్కన బీఆర్‌ఎస్ నాయకులు

హాలియా, నవంబర్ 22: ప్రతిపక్ష నాయకులు ఎవరెన్ని కుట్రలు చేసినా గెలిచేది మాత్రం బీఆర్‌ఎస్ పార్టీయే అని బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ అన్నారు. బుధవారం హాలియా మున్సిపాలిటీ పరిధిలోని హాలియా, అనుముల, చిన్నఅనుముల, ఇబ్రహీంపేట గ్రామాల్లో ఎన్ని కల ప్రచారం నిర్వహించారు. మాజీ మంత్రి జానారెడ్డి సొంతూరు అనుములలో ప్రజలు బీఆర్‌ఎస్ ఎన్నికల ప్రచారానికి భారీగా తరలివచ్చారు. ఎమ్మెల్యే భగత్‌కు విజయ తిలకం దిద్ది మంగళహారతులతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సాగర్ నియోజకవర్గ అభివృద్ధి బీఆర్‌ఎస్‌తోనే సాధ్యమని అన్నారు. ఈ ఎన్నికల్లో ప్రజలు కారు గుర్తుకు ఓటేసి పనిచేసే ప్రభుత్వానికి, నాయకుడికి అండగా నిలవాలని కోరారు. హాలియాకు ప్రభుత్వ డిగ్రీ కళాశాలను తీసుకురావడంతో పాటు మినీ స్టేడియం, డిజిటల్ లైబ్రరీ, ఆడిటోరియం, వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్‌యార్డు పనులు చేపట్టినట్లు ఆయన తెలిపారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని పేర్కొన్నారు. కారు గుర్తుకు ఓటేసి బీఆర్‌ఎస్‌ని గెలిపిస్తే రాష్ట్రంలో మూడో సారి కేసీఆర్ సీఎం అయి అభివృద్ధి చేస్తారని సూచించారు.

### జానారెడ్డి చేసిందేమీ లేదు

జానారెడ్డికి 7 సార్లు ఓట్లేసి ఎమ్మెల్యేగా గెలిపిస్తే 35 ఏండ్లు ఎమ్మెల్యేగా, 16 ఏండ్లు మంత్రిగా పని చేసి ఆయన చేసిందేమీ లేదని ఎమ్మెల్యే నోముల భగత్ ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా అనుముల, చిన్న అనుముల గ్రామాల్లో ప్రజలను ద్దేశించి మాట్లాడారు. జానారెడ్డి 40 ఏళ్లలో చేయలేని అభివృద్ధి పనులను తనను రెండున్నరేండ్లలో సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, జగదీశ్‌రెడ్డి సహకారంతో చేసినట్లు తెలిపారు. జడ్పీవైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, మాజీ ఆప్కాబ్ చైర్మన్ యడవల్లి విజయేందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జవ్వాజి వెంకటేశం, మున్సిపల్ వైస్ చైర్మన్ నల్లగొండ సుధాకర్, యడ వల్లి మహేందర్‌రెడ్డి, కౌన్సిలర్లు ప్రసాద్‌నాయక్, నల్లబోతు వెంకటయ్య, కోప్షన్ సభ్యులు రావుల లింగమ్మలింగయ్య, చాపల సైదులు, బీఆర్‌ఎస్ మండలఅధ్యక్షుడు కురాకుల వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షుడు వడ్డే సతీష్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు పోశం శ్రీనివాస్ గౌగౌడ్, సురబి రాంబాబు, బీఆర్‌ఎస్ నాయకులు దోరేపల్లి వెంకన్న, సైదాచారి, దుర్గారావు, మాతంగి రమణ కాశమ్మ, జింకల హరిప్రసాద్, పిల్లి వెంకట్, జూపల్లి కృష్ణ, అంజత్‌ఖాన్, లిం గాల సైదులు, వెంకటేశ్వర్లు, అయూబ్‌ఖాన్ ఉన్నారు.

### అభివృద్ధే గెలుపునకు సోపానాలు

నందికొండ: నియోజకవర్గంలోఎమ్మెల్యే భగత్‌కుమార్ చేసిన అభివృద్ధే బీఆర్‌ఎస్ గెలుపునకు సోపానాలు అని ఎమ్మెల్సీ కోటిరెడ్డి అన్నారు. ఈ ఎన్నికల్లో భగత్‌కు ఎవరితోనూ పోటీ లేదని తెలిపారు. రెండున్నరేండ్లలో నియోజకవర్గంలో ఎవరు చేయలేని అభివృద్ధిని ఎమ్మెల్యే నోముల భగత్ ఆధ్వర్యంలో జరిగిందన్నారు. కండారి అంజయ్య, అబ్బిడి కృష్ణారెడ్డి, విజయేం దర్‌రెడ్డి, బ్రహ్మానందరెడ్డి, బిన్ని, మంగ్తానాయక్, మంగ్తానాయక్, నిమ్మల ఇందిరాగౌడ్ ఉన్నారు.



అనుములలో బీఆర్‌ఎస్ ప్రచారానికి తరలివచ్చిన జనం

## బీఆర్‌ఎస్‌తోనే గిరిజనుల సంక్షేమం

- ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్

త్రిపురారం, నవంబర్ 22: గిరిజనుల సంక్షేమం బీఆర్‌ఎస్‌తోనే సాధ్యమని ట్రైకార్ చైర్మన్, నాగార్జునసాగర్ ఎన్నికల ఇన్‌చార్జి ఇస్లావత్ రాంచందర్‌నాయక్ అన్నారు. బుధవారం మండలంలోని రూప్లాతండాలో నిర్వహించిన బూత్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రభు త్వం ఏర్పాటయ్యాకే గిరిజనులకు సముచిత న్యాయం జరిగిందన్నారు. గిరిజన భవన్‌ను ఏర్పాటు చేయడమే కాకుండా సేవాలాల్ జయంతిని అధికారికంగా జరిపిస్తున్నది బీఆర్‌ఎస్ ప్రభుత్వమేనని అన్నారు. పోడు భూములకు పట్టాలు అందించి రైతుబంధు వర్తించేలా చేసిన ఘనత చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. కారు గుర్తుకు ఓటేసి భగత్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. సర్పంచ్‌లు సుశీల్‌నాయక్, జయరాంనాయక్, లక్ష్మా, రఘునాయక్, సైదానాయక్, బిచ్చునాయక్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్

## భగత్ గెలుపు కోసం ముమ్మర ప్రచారం

త్రిపురారం/ గుర్రంపోడ్, నవంబర్ 22: బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే నోముల భగత్ గెలుపు కోసం బీఆర్‌ఎస్ నాయకులు ముమ్మర ప్రచారం నిర్వహించారు.మండలాల్లోని ఆయా గ్రామాల్లో తిరుగుతూ ప్రచారం చేపట్టారు. కారు గుర్తుకు ఓటేసి నోముల భగత్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. నిడమనూరు మార్కెట్ చైర్మన్ చంద్రారెడ్డి, మాజీ చైర్మన్ జానయ్య, సర్పంచ్‌లు శ్రీనివాస్‌రెడ్డి, కలగాని శ్రవణ్, వెంకట్‌రెడ్డి, మట్టయ్య, మద్దూరు శ్రీనివాస్, రాత్ల నాగలక్ష్మి, రేవూరి వెన్నెల, జిల్లా రైతుబంధు సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ వెంకట్‌రెడ్డి, నాగుల్ మీరా, హరీష్, బైరం కృష్ణ, మల్లోజు శ్రీనివాసాచారి, నాగార్జునాచారి, షేక్ నజీఆర్, షేక్ రహీం, షేక్ జాని, రొండి మల్లయ్య, నర్సింహ, హుస్సేన్, లతీష్ తదితరులు ఉన్నారు.



త్రిపురారంలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



గుర్రంపోడులో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు